ప్రజాశక్తి
బుధవారం 24 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కోరం లేక జెడ్‌పి భేటి వాయిదా

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా

- మొత్తం 86 మంది సభ్యుల్లో 11 మందే హాజరు
- వ్యూహ ప్రతివ్యూహాల్లో వైసిపి, టిడిపి
- ఎన్నికల కోడ్‌తో జిల్లా ఉన్నతాధికారులు దూరం

సభ్యులు గైర్హాజరుతో ఖాళీగా ఉన్న కుర్చీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి, టిడిపి నాయకుల వ్యూహ ప్రతివ్యూహాల మధ్య జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం కోరం లేక వాయిదా పడింది. గుంటూరులో చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన సమావేశం ప్రారంభం కాగా తగినంత మంది సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని ముగిస్తున్నట్టు చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా ప్రకటించారు. ఈ సమావేశంలో వైసిపి, టిడిపి వ్యూహాత్మకంగానే వ్యవహరించాయి. వైసిపి నుంచి జెడ్‌పి చైర్‌పర్సన్‌గా గెలిచిన హెనీ క్రిస్టీనా ఇటీవల కొల్లూరులో చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన విషయం తెలిసిందే. హెనీ క్రిస్టినా టిడిపిలో చేరడంపై వైసిపి నాయకులు గుర్రుగా ఉన్నారు. ఆమెను పదవి నుంచి తప్పించేందుకు ప్రస్తుతం అనువైన సమయం కాదని పార్టీపెద్దలు చెప్పడంతో వైసిపి జిల్లా నాయకులు మౌనంగా ఉన్నారు.

ఈ నేపథ్యంలో నిర్ణీత గడువు ప్రకారం 90 రోజుల్లోగా జిల్లా పరిషత్ సాధారణ సమావేశం నిర్వంచాల్సి ఉంది. ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో సమావేశం నిర్వహించాలా వద్దా అని తర్జన భర్జనలు జరిగాయి. ఈ మేరకు జిల్లా పరిషత్ అధికారులు కలెక్టర్ అనుమతి కోరారు. ఎన్నికల నిబంధనలను పొందుపరుస్తూ కలెక్టరు అనుమతిచ్చారు. ఈ మేరకు మంగళవారం సాధారణ సమావేశం జరుగుతుందని సభ్యులకు కొద్ది రోజుల ముందే సమాచారం పంపారు. వాస్తవంగా 54 మంది జెడ్‌పిటిసిలు ఉండగా ఇందులో 53 మంది వైసిపి నుంచి గెలుపొందారు. శావల్యాపురం జెడ్‌పిటిసి ఒక్కరే టిడిపి నుంచి గెలుపొందారు. గతనెల రోజులకాలంలో ఎన్నికల నేపథ్యంలో నలుగురు జెడ్‌పిటిసిలు టిడిపిలో చేరారు. అయినా వైసిపికి 90 శాతం మంది సభ్యులు ఉండటంతో పార్టీ మారిన హెనీ క్రిస్టినాను పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేయాలని తొలుత భావించారు. కానీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రయత్నం విరమించుకున్నారు.

మరోవైపు 90 రోజుల లోపు సమావేశం జరగకపోతే చైర్‌పర్సన్ పదవి నుంచి వైదొలగాలి. అందువల్ల ఎట్టిపరిస్థితుల్లో సమావేశాన్ని నిర్వహించి పదవిని నిలబెట్టుకోవాలని హెనీక్రిస్టినా వ్యూవరచన చేశారు. ఒకవేళ ఎన్నికల తరువాత టిడిపి అధికారంలోకి వస్తే తనకు తిరుగుండదని ఆమె భావించినట్టు తెలిసింది. దీంతో టిడిపి సీనియర్ నాయకుల సూచనల మేరకు మెజార్టీ లేకపోయినా ఆమె సమావేశం నిర్వహణకు మొగ్గుచూపారు. 54 మంది జెడ్‌పిటిసిలు, 17 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలు, ఐదుగురు ఎంపిలు, ఇద్దరు కో-ఆప్టెడ్ కలిపి 86 మంది సభ్యులకు గాను కేవలం 11 మంది వచ్చారని, కోరం ఉండాలంటే 29 మంది హాజరు కావాల్సి ఉందని కోరం లేకపోవడం వల్ల సమావేశం నిర్వహించకుండానే ముగిస్తున్నట్టు చైర్‌పర్సన్ ప్రకటించారు. మొత్తం దాదాపు 43 మంది వైసిపి సభ్యులు సమావేశానికి రాలేదు. సమావేశానికి అధ్యక్షతన వహించిన జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మధ్యాహ్నం 3.15 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు. కోరం లేకపోవడం వల్ల సభ్యుల కోసం వేచిచూస్తామని తొలుత గంటపాటు సమావేశానికి వాయిదావేశారు. తిరిగి సమావేశం 4.15 గంటలకు ప్రారంభమైంది. అప్పటికే జెడ్పి చైర్ పర్సన్‌తో కలిపి 11 మంది సభ్యులు మాత్రమే హాజరు కావడంతో సమావేశం నిర్వహించడానికి తగినంత కోరం లేదని, సమావేశాన్ని ముగిస్తున్నామని ఆమె ప్రకటించారు. జిల్లాలో ముఖ్యమైన అధికారులు కూడా సమావేశానికి రాలేదు. జెడ్పీ డిప్యూటీ సిఈఓ మోహన్‌రావు, కొద్దిమంది జిల్లా అధికారులు, 11 మంది జెడ్‌పిటిసిలు, ఇద్దరు ఎంపిపిలు హాజరయ్యారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులలైన బాషిత్, జంగాల అజయ్‌కుమార్‌ను పరిచయం చేస్తున్న షర్మిల

బాబు కబుర్లు.. జగన్ తూట్లు..

- ప్రజా సమస్యలను విస్మరించిన పాలక, ప్రతిపక్షాలు
- ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం
- ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి
- తెనాలి బహిరంగ సభలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి తెనాలి/తెనాలి రూరల్

రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఐదేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పారని, తర్వాత ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి అమరావతి రాజధానికి తూట్లు పొడిచి, మూడు రాజధానులంటూ రాష్ట్రానికి అసలు రాజధాని లేకుండా చేశారని పిసిసి అధ్యక్షులు షర్మిల విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళవారం రాత్రి గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలోని అన్నాబత్తుని పుర వేదికపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని, రాజధాని లేదని అన్నారు. ప్రధాని మోడి దిగజారి మాట్లాడుతున్నారని, ఇండియా బ్లాక్‌కు అధికారం దక్కితే ఘోరం జరిగిపోతుందంటూ ఆయన చేస్తున్న వ్యాఖ్యలు దారుణమని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ హామీ ఏమైందని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, నల్లధనాన్ని వెలికి తీసి పేదల ప్రతి ఒక్కరి ఖాతాకు రూ.15 లక్షల జమ చేస్తానన్న మోడీ మాటలు నీటి మూటలేనని ఎద్దేవ చేశారు. దేశ ప్రజల మధ్య ఐక్యత, సోదర భావం, ప్రజా సంక్షేమం కోసం రాహుల్ గాంధీ 30 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని చెప్పారు. రాష్ట్రంలో మద్యం క్రయవిక్రయాల్లో నగదు లావాదేవీలకే ప్రాధాన్యమివ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్

2లో

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

- యువత ఎన్నికల వివాదాలకు దూరంగా ఉండాలి : పల్నాడు కలెక్టర్
- అప్రమత్తంగా ఉన్నాం.. సమాచారమిస్తే సహకారం : ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన ఎస్పీ, ట్రైనీ కలెక్టర్

పల్నాడు జిల్లాలో ప్రశాంతంగా స్వేచ్ఛా యుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా రెవిన్యూ, పోలీసు అధికారులు సంయుక్త కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ అన్నారు. మంగళవారం నరసరావుపేట కలెక్టరేట్‌లో ఎస్పీ జి.బిందు మాధవ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే అన్ని శాఖల అధి కారులను అప్రమత్తం చేశామన్నారు. గత ఎన్నికల సమయంలో సంభవించిన హింసాత్మకంగా ఘటనలను పున:పరి శీలించామని, అటువంటి ఘటనలు పున రావృతం

2లో

రేపటితో నామినేషన్ల ముగింపు

- గుంటూరు లోక్‌సభకు జంగాల అజయ్‌కుమార్
- చిలకలూరిపేట నుంచి పత్తిపాటి పుల్లారావు దాఖలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాలో మంగళవారం పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలుకు గురువారం తుది గడువు కావడంతో బుధ, గురువారాల్లో ఎక్కువగా నామినేషన్లు దాఖాలు చేసే అవకాశం ఉంది. గుంటూరు లోక్‌సభ నుంచి ఇండియా బ్లాక్ తరుపున సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ కలెక్టర్‌కు తన

2లో

గుంటూరు ఎంపీ స్థానానికి ఇండియా బ్లాక్ తరుపున సిపిఐ అభ్యర్థిగా జంగాల అజయ్‌కుమార్ నామినేషన్ దాఖలు సందర్భంగా గుంటూరులో ర్యాలీ

వాహనంపై అభ్యర్థితోపాటు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, గుంటూరు తూర్పు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మస్తాన్‌వలి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

న్యాక్ పర్యటనకు యూనివర్సిటీ సిద్ధం

నేటి నుంచి 3 రోజులు పీర్ కమిటీ పర్యటన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

న్యాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) పీర్ కమిటీ బుధ, గురు, శుక్ర వారాల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పర్యటించనుంది. విశ్వవిద్యాలయం ప్రస్తుతం ఉన్న న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ ను అప్ గ్రేడ్ చేసుకునేందుకు న్యాక్ అసెస్మెంట్ తప్పనిసరి. వర్సిటీ పంపిన సెల్ఫ్ స్టడీ రిపోర్టు ఆధారంగా న్యాక్ కమిటీ వర్సిటీ కి రానుంది. న్యాక్ కమిటీ బృందం విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించనున్నారు. ముందుగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ వర్సిటీ నివేదికను కమిటీకి తెలియజేస్తారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వర్సిటీ అభివృద్ధిని వివరిస్తారు. అనంతరం ఐ క్యూ ఏ సి వారి నివేదికలను కమిటీకి తెలియజేయనున్నారు. అనంతరం కమిటీ సభ్యులు బృందాలుగా వర్సిటీలోని అన్ని విభాగాలను పరిశీలిస్తారు. షెడ్యూల్ ప్రకారం వారు ఫార్మసీ, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, ఆర్ట్స్, క్రీడా కళాశాలలను సందర్శించనున్నారు. అలాగే, డాక్టర్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీని సందర్శిస్తారు. వర్సిటీలో బెస్ట్ ప్రాక్టీసెస్ కింద అమలు చేస్తున్న అంశాలను పరిశీలించమన్నారు. న్యాక్ పర్యటనకు సంబంధించి విశ్వవిద్యాలయం 8 ప్రత్యేక కమిటీలను నియమించింది. ఈ కమిటీలకు అధ్యాపకులను సభ్యులుగా చేర్చి న్యాక్ సభ్యులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించింది. ముఖ్యంగా కమిటీ పర్యటనల్లో విభాగాలకి , రికార్డుల పరిశీలన, వర్శిటీలో ఉన్న బెస్ట్ ప్రాక్టీస్ ను అధ్యయనం చేయనుంది. ఈ మూడు రోజుల పర్యటనలో అధ్యాపకులతోనూ, వర్సిటీలో చదువుకున్న పూర్వ విద్యార్థులతోనూ, విద్యార్థి , పరిశోధకులతోనూ, అభ్యపకేతర సిబ్బందితోను బృందాలు మాట్లాడనున్నాయి.

యూనివర్సిటీ సిద్ధం

బోధన, పరిశోధన, క్రీడా, సాంస్కృతిక రంగాలలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటూ ప్రపంచ స్థాయి కీర్తి ప్రతిష్టలు పొందే విశ్వవిద్యాలయంగా ర్యాంకులు సాధిస్తున్న ఎఎన్‌యు విద్యాసుగంధాలను వెదజల్లుతూ ముందుకు సాగుతోంది. గ్రామీణ విశ్వవిద్యాలయంగా ఏర్పడ్డ ఏఎన్ యూ నేడు విశ్వమంతా వ్యాపించేలా తన విలువైన విద్య పరిశోధన సేవలను అందిస్తుంది. ఇందులో అనేక రకాల కోర్సులతో పాటు వివిధ దేశాల విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అక్కడి అధ్యాపకులతో ఇక్కడ విద్యార్థులకు బోధన, ఇక్కడి అధ్యాపకులతో అక్కడి విద్యార్థులతో పరిశోధన చేయించటం లక్ష్యంగా విద్య పరమైన, పరిశోధన పరమైన ఆలోచనలను పరస్పరం మార్చుకుంటూ అంతర్జాతీయ కీర్తిని గడిస్తోంది.

ముస్తాబైన యూనివర్శిటీ

ప్రధాన రహదారి నుంచి దూరవిద్య కేంద్రం వెళ్లే రహదారి, వైస్- ఛాన్సలర్ కార్యాలయం, పరిపాలన భవనానికి వెళ్లే రహదారి, ప్రధాన గ్రంథాలయం, పరీక్ష భవన్ నుంచి ఆర్కిటెక్చర్ కళాశాలకు వెళ్లే రహదారులు డివైడర్ తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వర్సిటీ వాతావరణాన్ని విద్య విషయక అంశాలపైనే దష్టి కేంద్రీకరించి విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. బాలబాలికల వసతి గహాల్లో, విద్యార్థుల ఆరోగ్యం కోసం వర్సిటీలో ప్రత్యేకంగా పండించిన కూరగాయలను వసతి గహాలకు అందజేస్తున్నారు. అలాగే అన్ని వసతి గహాల్లో కంగన్ వాటర్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ప్రతి హాస్టల్లో రీడింగ్ రూములను ఏర్పాటు చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం నిరంతర వైద్య సేవలు, ఇంటర్నెట్ సేవలు, కంప్యూటర్ ల్యాబ్, అందుబాటులో ఉన్నాయి.

సర్టిఫికెట్లు నేరుగా విద్యార్థుల చెంతకు

విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం గతంలో విశ్వవిద్యాలయానికి వచ్చి ఒరిజినల్ డిగ్రీలు ఇతర సర్టిఫికెట్లను పొందే విధానానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ స్వస్తి పలికారు. ఇకపై ప్రతి సర్టిఫికెట్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా విద్యార్థులకు నేరుగా పంపే విధంగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో చాలా కోర్సులకు, ఆయా కళాశాలలకు, విద్యార్థుల సర్టిఫికెట్లను పంపుతున్నారు. ఏదైనా సర్టిఫికెట్లో తప్పులు ఉన్న వారు మాత్రమే వర్సిటీకి వస్తున్నారు.

సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు పటిష్టంగా చేయాలి

పల్నాడు అదనపు క్రైమ్ ఎస్పీ లక్ష్మీపతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు పటిష్టంగా చేయాలని క్రైమ్ ఎస్పీ లక్ష్మీపతి చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. పల్నాడు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు మాదిపాడు, పులిచింతల అంతర్ణ రాష్ట్ర చెక్ పోస్ట్ లను అదనపు క్రైమ్ ఎస్పీ సిహెచ్ లక్ష్మీపతి ఆకస్మిక తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికలు దష్ట్యా పల్నాడు జిల్లాలోకి ఎటువంటి అక్రమ మద్యం, పరిమితి కి మించిన నగదు రవాణా కార్యకలాపాలు జరుగకుండా నివారించే విధంగా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా వాహన తనిఖీలు నిర్వహించాలని చెక్ పోస్ట్ లోని పోలీస్ లోని సిబ్బందికి సూచించారు.ఆయా చెక్ పోస్టుల వద్ద పోలీస్ అధికారులు సిబ్బంది షిఫ్టుల్లో నిరంతరం విధులు నిర్వహిస్తూ తనిఖీలు చేపడతారని ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట సిఐ కరిముల్ల షావలి,సిసిఎస్ ఎస్ఐ మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న అదనపు క్రైమ్ ఎస్పీ లక్ష్మీపతి

మంత్రి రజని అవినీతిపై పెమ్మసాని ధ్వజం

పేట నుంచి గుంటూరు రాకకు ఆంతర్యం వెల్లడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చిలకలూరిపేటలో అతి తక్కువ కాలంలో ఎక్కువ అవినీతికి పాల్పడటం వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం వల్ల సిఎం జగన్ అక్కడి నుంచి మంత్రి విడదల రజనిని గుంటూరు పశ్చిమకు మార్చారని గుంటూరు లోక్‌సభ టిడిపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని 39,42 డివిజన్లలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ గ్రావెల్, గ్రానైట్ , రేషన్ బియ్యం రవాణాలో రజని భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. గుంటూరులోని 42వ వార్డులోని వికాస్ నగర్ లో పర్యటిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా గల్లా మాధవిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ గుంటూరును అభివృద్ధి పథంలో నిలబెడతానని తెలిపారు.

రేపటితో నామినేషన్ల ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్ పత్రాలను సమర్పించారు. అజయ్‌కుమార్ వెంట సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, సిపిఐ నగర కార్యదర్శి మాల్యాద్రి తదితరులున్నారు. నర్సరావుపేట లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా అలెగ్జాండర్ సుధాకర్, చిలకలూరిపేట నుంచి పత్తిపాటి పుల్లారావు (టిడిపి), కాంగ్రెస్ అభ్యర్థులు కాంగ్రెస్ అభ్యర్థి సిహెచ్.శ్రీనివాసరావు (వినుకొండ), నర్సరావుపేట నుంచి షేక్ మహబూబ్ బాష, వైసిపి అభ్యర్థులు అంబటి మురళీకృష్ణ (పొన్నూరు), కాసు మహేష్‌రెడ్డి (గురజాల) తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు. పల్నాడు జిల్లాలో మొత్తం 34 నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో 16 మంది ఇండిపెండెంట్లు ఉన్నారు. సత్తెనపల్లిలో వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబు తరుపున కల్లం విజయభాస్కరరెడ్డి నామినేషన్ దాఖల చేశారు. నర్సరావుపేటలో టిడిపి అభ్యర్థి అరవిందబాబు తరుపున మరోసారి కొర్రపాటి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు.

నర్సరావుపేట లోక్‌సభ స్థానానికి ఇండియా ప్రజాబంధు తరుపున జి.భూషణం, జైభీమ్ భారత్ నుంచి కూచిపూడి జాన్ బాబు, పెదకూరపాడులో భారత చైతన్య యోజన నుంచి ఆలా రామకృష్ణారావు, చిలకలూరిపేట నుంచి ఇండియన్ లేబర్ పార్టీ తరుపున మురికి రామకోటేశ్వరరావు, నర్సరావుపేట అసెంబ్లీకి జైభీం భారత్ పార్టీ అభ్యర్థిగా గోద జాన్‌పాల్, సత్తెనపల్లికి జాతీయ జనసేనపార్టీ నుంచి గోదా వెంకట రమణ, బిఎస్‌పి నుంచి పి.నవీన్ బాబు, వినుకొండ నుంచి జై భారత్ నేషనల్ పార్టీ తరుపున చిరంజీవి నాయక్, గురజాలలో బిఎస్‌పి నుంచి నాగేంద్ర యోబు, నేషనల్ నవక్రాంతి పార్టీ తరుపున కనకం శ్రీనివాసరావు నామినేషన్లు వేశారు.

బాబు కబుర్లు.. జగన్ తూట్లు..

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశాన్నారు. ఆ హామీతోనే ప్రజల ముందుకు వచ్చానని చెప్పారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, అమరావతి రాజధాని అభివృద్ధి కావాలన్నా, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలన్నా, రైతుల రుణమాఫీ జరగాలన్నా కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ.400, రైతు పెట్టుబడికి 50 శాతం అదనంగా మద్దతు ధర, ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షలతో పక్కా గృహ నిర్మాణం చేపడతామని హామీనిచ్చారు. వైఎస్సార్ ఆశయాలను ప్రజల ముంగిటికీ తెస్తామన్నారు.

షర్మిల పర్యటనకు విశేష స్పందన

- భారీ ర్యాలీతో సభ వద్దకు

సార్వత్రిక ఎన్నికల ప్రచార నిమిత్తం తెనాలి వచ్చిన వైబస్ షర్మిలకు ఘనస్వాగతం లభించింది. మండలంలోని అంగలకుదురు నుంచి భారీ ర్యాలీగా అన్నాబత్తుని పుర వేదికకు అభిమానులు ఆమెను తోడుకొని వచ్చారు. లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి షేక్ బాషిద్, ఇండియా బ్లాక్ గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను ప్రజలకు పరిచయం చేసి గెలిపించాలని షర్మిల కోరారు. అజయ్ కుమార్ మాట్లాడుతూ మతసామరస్యం, లౌకికవాదం కోసం పోరాడే కాంగ్రెస్తో కలిసి ఇండియా బ్లాక్‌గా ఏర్పడ్డామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే ఏ పార్టీ అయినా మనగలుగుతుంది కానీ, వ్యతిరేకంగా గొంతు విప్పితే జైలుకు వెళ్లడమే ఖాయంగా కనిపిస్తోందన్నారు.

అందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఉదాహరణగా చెప్పారు. తిరిగి కేంద్రంలో మోడీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సైతం రద్దు చేసే ప్రమాదం ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ బషీద్ మాట్లాడుతూ మైనారిటీకి చెందిన తనకు తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. తనను గెలిపించాలని, తన గెలిపే షర్మిల గెలుపుగా చెప్పారు. షర్మిలను రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సభ ప్రారంభానికి ముందు సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగాన్ని సైతం ధిక్కరించే ధోరణిలో కేంద్రం వ్యవహరిస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికే పెను సవాలని చెప్పారు. తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబు ప్రసాద్ మాట్లాడుతూ మోడీదీ కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, పేదల సంక్షేమానికి తూట్లు పొడుస్తు న్నారన్నారు. సిఎఎ వంటి కొత్త చట్టాన్ని తెచ్చి, మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. బిజెపి సర్కార్ను గద్దె దించడమే లక్ష్యంగా ఇండియా బ్లాక్ ఏర్పడిందన్నారు. షేక్ హుస్సేన్‌వలి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఇండియా బ్లాక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్పర్సన్ కూచిపూడి విజయమ్మ, కె.రవికుమార్, ఎం.సాంబశివరావు, పి.నాగసూర్య శశిధరరావు, ఇండియా బ్లాక్ పార్టీల శ్రేణులు పాల్గొన్నాయి.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లాలో మాచర్ల, కారంపూడి, గురజాల, సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల వాటిల్లిన 17 రాజకీయ వివాదాల కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయించామన్నారు. ఆయా కేసులలో కాల్ డేటా సెల్ టవర్‌ల ఆధారంగా నిందితులను గుర్తిం చినట్లు చెప్పారు.

మీడియా కూడా చిన్న చిన్న ఘటనలు పెద్దవి చేసి చూపించ వద్ద న్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో పర్య టించి ప్రజలకు రెవిన్యూ,పోలీసు శాఖ అధికారులు ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చేస్తున్న కృషిని వివరించామన్నారు.

ఎన్నికలు వస్తాయి... పోతాయి..

ఎస్పీ జి.బిందు మాధవ్

ఎన్నికలు వస్తాయి.. పోతాయని, స్నేహాలు,బంధుత్వాలు శాశ్వతమని, ప్రతి ఒక్కరూ బంధు ప్రీతితో స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలని ఎస్పీ జి.బిందు మాధవ్ అన్నారు. ప్రధానంగా ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్న యువత ఎన్నికల వివాదాలలో తల దూర్చి జీవితాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని, పల్నాడు జిల్లాలో ఏ పోలీసు స్టేషన్‌కు అర్ధరాత్రి ఫోన్ చేసినా సిబ్బంది తక్షణమే స్పందిస్తారని చెప్పారు. తెల్లవారేసరికి ఎఫ్.ఐ.ఆర్ చేయ డం జరుగుతుందని చెప్పారు. పార్టీలకతీతంగా పోలీసు శాఖ నిబద్ధతగా విధులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలను విభజించి అనేకమార్లు పర్యటించి అక్కడి ప్రజలకు ధైర్యం చెప్పామని, స్వేచ్ఛ వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో అన్ని గ్రామాలలో సిఆర్పిఎఫ్ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని అన్నారు. ఇటీవల కాలంలో బైండోవర్ కేసుల సంఖ్య పెరిగాయని, పల్నాడు జిల్లాలో ఇటీవల కాలంలో నమోదైన 17 రాజకీయ వివాదాలకు సంబంధించి 14 కేసులలో నిందితులను గుర్తించి రిమాండ్ కు తరలించామని, మరో 3 కేసులు విచారణ చివరి దశలో ఉన్నట్లు చెప్పారు.

ఈ కేసులు మొత్తం కూడా పథకం ప్రకారం జరిగినవి కాదని క్షణికావేశంలో జరిగినట్లు తమ విచారణలో తేలినట్లు చెప్పారు. అసాం ఘిక కార్యక్రమాలకు పాల్పడినా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ట్రైనీ కలె క్టర్ కల్పశ్రీ, రెవెన్యూ అధికారి కె వినాయకం తది తరులు పాల్గొన్నారు.

ఎంటిఎంసి బాలోత్సవం ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు బాలల హరివిల్లు-2024 వేసవి శిక్షణా శిబిరం అమరావతి ఐకాన్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ తెలిపారు. అపార్ట్‌మెంట్స్ సముదాయంలోని పిల్లలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం బైపాస్‌రోడ్డులోని అమరావతి ఐకాన్‌లో ఇందుకు సంబంధించి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ పది రోజుల పాటు వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాల్గో తరగతి నుంచి ఆరో తరగతి వరకు జూనియర్స్‌గా, ఏడు తరగతి నుంచి సీనియర్స్‌గా విభజించి బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, నిత్యజీవితంలో సైన్స్, పాటలు నేర్పించడం, చిత్రలేఖనం, కథలు రాయించడం, హ్యాండ్ రైటింగ్, మ్యాజిక్, గణితం, సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవడం వంటి వాటిల్లో ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారు శిక్షణ ఇస్తారని తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రతిరోజు ఉదయం తొమ్మిది నుంచి పదకొండు గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. భవిష్యత్తు బంగారు భారతావని నిర్మాతలు నవ్వులు విరబూసిన పువ్వులు పిల్లల మనస్సులు స్వచ్ఛమైనవి, వారి కోర్కెలకు రెక్కలొస్తే బోటెడన్నీ కవితలు, కథలు, బొమ్మలు జాలు వారుతాయని చెప్పారు. పిల్లలు ఆకాశంలో ఎగిరే పక్షుల్లా ఊహాలోకంలో విహరిస్తూ ఉంటారు. పిల్లలను పిల్లలుగానే ఎదగనివ్వాలని చెప్పారు. అందుకు సరైన వేదికలు కావాలన్నారు. అమరావతి ఐకాన్ బాధ్యులు వై.బాలకృష్ణ మాట్లాడుతూ పిల్లలకు వేసవి శిక్షణా శిబిరాలు ఇక్కడ నిర్వహించడం మంచి పరిణామమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఈ ప్రాంతంలోని అపార్టుమెంట్ వాసులందరూ వినియోగించుకోవాలని కోరారు. నిర్వాహకురాలు జి.రమ్య మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న శక్తియుక్తులను బయటకు తీయడానికి వేసవిని కూడా విజ్ఞాన సముపార్జనకు ఇటువంటి కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ అమరావతి బాలోత్సవం ఐజాక్ నూటన్, ఎంటిఎంసి బాలోత్సవం కార్యదర్శి పి.శ్రీలక్ష్మి, అమరావతి ఐకాన్ మహిళా విభాగం వై.సుధ, కె.సతీష్, బిట్రా రామారావు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి మంగళవారం తన పదవికి, వైసిపికి రాజీనామా చేశారు. వెనువెంటనే మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ లో ఎన్నికల ప్రచారంలో ఉన్న లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ పసుపుకండువా కప్పి చిరంజీవిరెడ్డి, ఆయన అనుచరులను పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చక తాను తన పదవికి రాజీనామా చేసినట్లు చిరంజీవిరెడ్డి చెప్పారు. చంద్రబాబు నేతత్వంలో రాష్ట్ర భవిష్యత్తు బాగుండటమేగాక పోలీసుల సంక్షేమానికి కషిచేస్తారని నమ్మి తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక పోలీసు సోదరులు కూడా అన్నివిధాలా నష్టపోయారని తెలిపారు. కొందరు ఉన్నతస్థాయి పోలీసు అధికారులు మాత్రం తమ వ్యక్తిగత స్వార్థం కోసం వ్యవస్థను ఫణంగా పెట్టి జగన్ కు కొమ్ముకాస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వారికి రావాల్సిన బకాయిలన్నీ చెల్లిస్తామని అన్నారు. ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ పోస్టులను భర్తీచేసి పోలీసులపై పనిభారం తగ్గిస్తామని తెలిపారు.

స్టాండింగ్ కమిటీలు వాయిదా

ఆహారం బాగోలేదని సభ్యులు అసహనం

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్

జెడ్పీ స్థాయి సంఘ సమావేశాలు వాయిదా పడ్డాయి. 4వ స్థాయి సంఘం తప్ప మిగిలిన కమిటీలు కోరం లేకపోవటంతో వాయిదా పడ్డాయి. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరిగిన 4వ స్థాయి సంఘం సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ హైస్కూల్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్ కాలేజిల్లో అధ్యాపకుల్ని, ల్యాబ్‌లు, ఇతర సదుపాయలు అన్ని కల్పించి, వచ్చే విద్యా సంవత్సరానికి సిద్ధం చేయాలన్నారు. అలాగే జనవరి నుంచే పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ఇవ్వాలన్నారు. తాడికొండ, కాకుమాను సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో త్రాగునీటి సమస్యలపై ఇప్పటికే పదిసార్లు చర్చించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా పూర్తి చేయాలని కోరారు. దీనిపై చైర్‌పర్సన్ స్పందిస్తూ తాగునీటి కోసం నిధులు విడుదల చేశామని చెప్పారు. బాపట్ల జెడ్పీటిసి మాట్లాడుతూ వెస్ట్ పినుబోయినవారిపాలెంలో బోరు నీరు వల్ల ఇటీవల డయేరియా ప్రబలిందని, ఇద్దరు చనిపోయారని తెలిపారు. కావున ప్రత్యామ్నాయంగా ట్యాంకర్లు ఏర్పాటు చేయా లని కోరారు.

ఆహారం బాలేదని జెడ్పీటిసిలు అసహనం..

స్థాయి సంఘ సమావేశం, జెడ్పీ సమావేశానికి హాజరైన సభ్యులకు ఏర్పాటు చేసిన ఆహారం నాణ్యత సరిగా లేకపోవటంతో సభ్యులు నిరసన తెలిపారు. తింటున్న ప్లేట్లతో జెడ్పీ చైర్‌పర్సన్ ఛాంబర్ వద్దకు వచ్చి అసహనం వ్యక్తం చేశారు. దీంతో డిప్యూటి సిఇఒ వారితో మాట్లాడి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పి శాంతపరిచారు.

ఆలయంలో హుండీ చోరీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల అద్దంకి నార్కెట్ పల్లి రాష్ట్రీయ రహదారి పక్కన గల శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆలయంలోకి వెళ్ళిన భక్తులు గుడి గేటు తాళాలు పగులగొట్టబడి ఉండటాన్ని చూసి ఆలయకమిటీ సభ్యులకు తెలియజేశారు. గుడి గేటు తాళాలు పగులగొట్టడం, లోపల హుండి మాయం కావటాన్ని గుర్తించారు. ఆలయకమిటీ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కె.పి.రవీంద్రబాబు తెలిపారు.

నిప్పురవ్వలు ఎగిసి పడి అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - తాడికొండ : తాడికొండ తహసీల్దార్ కార్యాలయం వెనుక ఖాళీ ప్రదేశంలో మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు గమనించిన రెవెన్యూ సిబ్బంది మంటలను అదుపుచేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని చెత్తను తగలబెట్టే క్రమంలో నిప్పురవ్వలు ఎగసిపడి ఎండిపోయిన పిచ్చిమొక్కలపై పడటంతో అగ్ని ప్రమాదం సంభవించింది. కార్యాలయానికి పక్కనే ఉన్న బి ఎస్ ఎస్ బి కళాశాల ఆటస్థలంలోకి మంటలు వ్యాపించగా అప్రమత్తమైన రెవెన్యూ సిబ్బంది వాటర్ ట్యాంకు తీసుకువచ్చి మంటలను అదుపుచేశారు. ఈ ఘట నలో ఎలాంటి అస్తి ప్రాణనష్టం జరగ లేదని తహసీల్దార్ మధుసూధనరావు తెలిపారు.

మహరాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : పిడుగురాళ్ళ
ఓ.యస్.నెం. 140/2021

బిట్వీన్:
శెట్టుపల్లి సాంబయ్య ..... ప్లయింటిఫ్ (వాది)
మరియి
బడిదెల శ్రీనివాసరావు మరో ఇద్దరు ...డిఫెండెంట్ (ప్రతివాదులు)

పబ్లిక్ నోటీసు టు: 3వ ప్రతివాది.
నాగెండ్ల అలేఖ మాధవరావు, తండ్రి, శేషయ్య, డోర్ నెం. 5 - 145, చర్లగుడిపాడు గ్రామము, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

ప్లయింటిఫ్ (వాది) రిజిష్టర్ చేసిన డాక్యుమెంట్‌ని రద్దుపరచమని కోరుతూ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో సివిల్ దావా వేయడమైనది. దావా నెం. 140/2021 ఈదావాలో 3వ డిఫెండెంట్ (ప్రతివాది)గా ఉన్న మీకు కోర్టు ద్వారా అనేకసార్లు నోటీసులు పంపినను తీసుకోనందువలన కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా బహిరంగముగా పబ్లిక్ నోటీసుగా తెలియజేయమని ఆదేశించడమైనది. ది.25-04-2024న ఉదయం గం.10-30లకి మీకు ఉన్న ఆక్షేపణలను స్వయంగా గాని మీ తరు పు లాయరు ద్వారా గాని కోర్టువారికి తెలియజేసుకొన గలరు. అలాకాని పక్షంలో మీ పరోక్షమున దావా తీర్మానించెదరని తెలియజేయడమైనది.

కె.గోపాలకృష్ణ, బి.కాం., బిఎల్.,
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.

IN THE COURT OF THE IXTH ADDL DISTRICTJUDGE KRISHNA : MACHILIPATNAM
M.V.O.P. 50 OF 2022

Between:
మాదిరెడ్డి కృష్ణ ప్రియాంక ....పిటీషనర్
And
ప్రత్తిపాటి బాలకృష్ణ మరియు2 ఇతరులు..రెస్పాండెంట్స్

1st రెస్పాండెంట్ :
ప్రత్తిపాటి బాల కృష్ణ, తండ్రి: లాబాను, హిందూ, వయస్సు 38 సం॥లు, మెరికపూడి గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.

పైనెంబరు O.P.లో 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు పంపిననూ మీరు తీసుకోకుండా మీరు ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ఇందు మూలముగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై తెలియజేయునది ఏమనగా పై నంబరు OP లో వాయిదా ది 30-04-2024 న ఉన్నందున సదరు తేదీన పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల తెలియ జేసుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమయినది.

వాయిదా తేది:30-04-2024

ఇట్లు
K.Sai Sudarshan
Advocate, Machilipatnam.

మెడికల్ సీట్లను కూడా అమ్ముకున్న ముఖ్యమంత్రి జగన్

రూ.1200 కోట్ల బకాయిలతో ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారు : లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెడికల్ సీట్లను కూడా వదల్లేదు, కేటగిరిల వారీగా విభజించి పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేసి సీట్లు అమ్ముకున్నారని యువనేత నారా లోకేష్ దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ వాసులతో నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జగన్ తీసుకొచ్చిన మెడికల్ సీట్లు అమ్ముకునే విధానానికి స్వస్తిపలికి, ప్రతిభకలిగిన పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందుబాటులోకి తెస్తాం. జగన్ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారు. ఆరోగ్యశ్రీ కింద రూ.1200 కోట్ల బకాయిలు పెట్టడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కడా ఈ పథకం కింద వైద్యం అందించడం లేదు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీని ప్రక్షాళన చేసి పేదలకు మెరుగైన వైద్యం అందజేస్తాం. రాష్ట్రంలో మరోసారి జగన్ కు అధికారమిస్తే అంధకారం రాజ్యమేలుతుంది. ఏడాదికి రెండుమూడు సార్లు విద్యుత్ ఛార్జీలతో బాదేస్తారు. గత అయిదేళ్లలో 9సార్లు ఛార్జీలు పెంచినా ఎడాపెడా కరెంటు కోతలే. నిరంతర విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో చంద్రబాబునాయుడు సోలార్ పవర్ సంస్థలతో యూనిట్ 2.45 కి ఒప్పందం కుదుర్చుకుంటే వాటిని రద్దుచేసిన జగన్... ఓపెన్ మార్కెట్ లో రూ.10కి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులపై మోయలేని భారం పడుతోంది. గతంలో వందల్లో వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు వేలల్లో వస్తుందని అన్నారు.కార్యక్రమంలో టిడిపినాయకులు పాల్గొన్నారు.

గుంటూరు తూర్పు, పశ్చిమకు 8 నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గానికి ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. వైసిపి నుండి నూరి ఫాతిమా మరో సెట్ నామినేషన్ వేశారు. అలాగే వైసిపి నుండే షేక్.మహ్మద్ ముస్తఫా, ఇండిపెండెంట్లు షేక్.దుర్రే షహవార్, షేక్.హరూన్ రషీద్, ఆంధ్రరాష్ట్ర సమితి నుండి షేక్.అల్తాఫ్ నామినేషన్లు వేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరికి నామినేషన్ పత్రాలను అందచేశారు. అలాగే పశ్చిమ నియోజకవర్గానికి మూడు నామినేషన్లు వేశారు. ఇండిపెండెంట్లు సత్తెనపల్లి నరసింహారావు, గండికోట బాలాజీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పార్టీ నుండి తిర్లక శంకర్రావు నామినేషన్లను రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మి అందించారు.

ఉద్దండ రాయుని పాలెం లో శ్రావణ్ కుమార్ ప్రచారం

ఉద్దండరాయునిపాలెంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు

ఉద్దండరాయునిపాలెం,లింగాయపాలెం, మోదుగ లింగాయపాలెం, రాయపూడి,పెదపరిమిలో మంగళవారం కూటమి అభ్యర్థి శ్రావణ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు టిడిపికి వేయాలని అభ్యర్ధించారు. వైసిపికి మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బెజవాడ నరేంద్ర బాబు, మూల్పూరి శ్రీనివాసరావు, మైనేని గిరిజ, సాహెబ్ జాన్, పాల్గొన్నారు.



నాడు-నేడుతో ఉత్తమ ఫలితాలు

ఎన్నికల ప్రచారంలో మంత్రి విడదల రజని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యా రంగంలో సిఎం జగన్ తీసుకొచ్చిన సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైసిపి పశ్చిమ అభ్యర్థి విడదల రజని తెలిపారు. గుంటూరు నగరం 39, 42 డివిజన్లలో మంత్రి విడదల రజిని, లోక్‌సభ అభ్యర్థి కిలారి రోశయ్య మంగళవారం రాత్రి ఆమె ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలు అద్భుతమైన ఫలితాలు సాధించాయని తెలిపారు. విద్యా రంగంలో వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలే అందుకు కారణం అని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారని, విద్యా ప్రమాణాల పెంపునకు తగిన చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ ఐదేళ్లుగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్ఫలితాలు ఇచ్చాయని అన్నారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఏకంగా 582 మార్కులు సాధించిందంటే అది తమ ప్రభుత్వ గొప్పతనమే అని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు వాస్తవాలను ఒప్పుకోకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. విద్యతో పాటు వైద్య రంగంలో ప్రభుత్వం వినూత్న సంస్కరణలు తీసుకొచ్చిందని, కరోనా సమయంలో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా చేసిన సేవలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని మంత్రి పేర్కొన్నారు. తొలుత ఎస్‌విఎన్ కాలనీ వెంకటేశ్వరస్వామి గుడిలో పూజలు చేశారు. జేకేసీ నగర్, వికాస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు.తరువాత 22వ డివిజన్ శ్రీనివాసరావుపేటలో పర్యటించారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి,స్థానిక కార్పొరేటర్ గేదెల నాగరమణి, పార్టీనాయకులు గేదెల రమేష్ పాల్గొన్నారు.

ఇస్రాత్ ఫాతిమా, వైష్ణవి అపర్ణ, శ్రీలేఖ, లీల వెంకటసాగర్

పది ఫలితాలలో గీతమ్స్ విజయభేరి

ప్రజాశక్తి - వినుకొండ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూరుశాతం ఫలితాలు సాధించిందని గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి తెలిపారు. తమ పాఠశాల నుండి 210 పదిమంది పరీక్షకు హాజరుకాగా 590 మార్కులకు పైగా నలుగురు, 580 మార్కులకు పైగా ఎనిమిది మంది, 570 మార్కులకు పైగా 17 మంది, 550 మార్కులకు పైగా 36 మంది, 500 మార్కులకు పైగా 95 సాధించారన్నారు. టౌన్ ఫస్ట్ పి.ఇస్రాత్ ఫాతిమా 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించగా, సిహెచ్ వైష్ణవి అపర్ణ 591 మార్కులు, వై.శ్రీలేఖ 591 మార్కులు, కె.లీల వెంకటసాగర్ 590 మార్కులు సాధించారని వివరించారు. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను, వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను పాఠశాలలో నిర్వహించిన సభలో అభినందించారు. వినుకొండ నియోజకవర్గంలో అత్యధిక మార్కులు సాధించి వరుసగా టౌన్ ఫస్ట్ సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ గీతమ్స్ అని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులను అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందిస్తున్న అగ్రగామి సంస్థ గీతమ్స్ విద్యాసంస్థ అని చెప్పారు.

పది ఫలితాల్లో ప్రగతి హైస్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రగతి హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని హెచ్ఎం కొఠారి శ్రీలత తెలిపారు. పాఠశాల నుండి 48 మంది పరీక్షలు రాయగా 47 మంది (98.8 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించిన అయినవోలు ఫణి కార్తికేయ ప్రథమ స్థానంలో నిలవగా 571 మార్కులతో షేక్ మహమ్మద్ ముస్కాకే అహ్మద్ ద్వితీయ స్థానం, 515 మార్కులతో బిళ్ల చందన తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను హెచ్ఎంతోపాటు డైరెక్టర్ మక్కిన అచ్చయ్యలు అభినందించారు.

18వ స్థానంలో పల్నాడు జిల్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పల్నాడు జిల్లాలో జిల్లా పరిషత్, ఏపి మోడల్ స్కూల్, కెజిబివి, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్, ఏపి రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్ తదితర ప్రభుత్వ రంగంలో ఉన్న 274 పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న బాల బాలికలు 15736 మంది పరీక్షలు రాయగా 14461 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా నుండి వివిధ ప్రభుత్వ పాటశాల నుండి పదో తరగతి పరీక్షలకు మొత్తం 15736 విద్యార్థులు హాజరు కాగా 14461 మంది (86.05 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సూచనల మేరకు పటిష్టమైన చర్యలు చేపట్టామని మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

తిలక్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినికి 593 మార్కులు

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ప్రకాష్‌నగర్‌లోని తిలక్ మున్సిపల్ స్కూల్ విద్యార్థిని జి.రిషితరెడ్డి 593 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల నుండి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. నరసరావుపేట పట్టణానికి చెందిన చిరు వ్యాపారి రంగారెడ్డి, స్వప్న దంపతుల కుమార్తె రిషితరెడ్డి మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యానభ్యసిస్తున్నారు. తనను హెచ్ఎం శివనరసింహారావు ఎంతగానో ప్రోత్సహించారని రిషితరెడ్డి తెలిపారు.

కన్నీళ్లతో ఒకరు.. ఆస్పత్రి నుండి మరొకరు..

అవరోధాలను అధిగమించి పదో తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించిన జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నగదు ప్రోత్సాహకాలతో 500కుపైగా మార్కులు సాధించిన విద్యార్థులు.. తండ్రి చనిపోయినా పరీక్షలు రాసిన షాజహాన్, జ్వరంతో పరీక్ష రాసిన ఫర్హాత్

పట్టి పీడించిన ఆనారోగ్యం.. తండ్రి చనిపోయిన దుఃఖ: వారిని కుంగదీసినా పరీక్షల్లో మాత్రం లొంగదీసుకో లేకపోయాయి. పరీక్షలకు ముందు పదిరోజుల పాటు జ్వరం బారిన పడినా ప్లేట్లెట్లు పడిపోయి ఆరోగ్యం క్షీణించి నా పట్టుదలగా చదివిన షేక్ ఫర్హాత్ పదో తరగతి పరీక్షల్లో 556 మార్కులతో పాఠశాల ద్వితీయ స్థానాన్ని సాధిం చారు. పరీక్షలు మొదలైన రెండో రోజునే తండ్రి చనిపోగా కన్నీటిని తుడుచుకుంటూనే పరీక్షకు హాజరైన షాజహాన్ 553 మార్కులతో పాఠశాలలో మూడో స్థానంలో నిలిచారు. పట్టుదలతో చదివితే, లక్ష్యాన్ని సాధించాలను కుంటే ఏ అవరోధమైనా అడ్డుకోలేదని నిరూపించారు పసుమర్రులోని శ్రీ మద్ది కామయ్య జెడ్‌పి విద్యార్థులు.

ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచ్చి నందుకుగాను వారిని అభినం దిస్తూ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎర్రం వెంకట సుబ్బయ్య అధ్యక్షతన మంగళ వారం అభినందన సభ నిర్వహించారు. హెచ్ఎం యడవల్లి హనుమంతరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తమ పాఠశాల 91 శాతం ఉత్తీర్ణతతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని, విద్యార్థులూ అత్యధిక మార్కులు సాధించారన్నారు. 573 మార్కులతో షేక్ అఫ్రోజహ మొదటి స్థానం సాధించగా తరువాతి స్థానాల్లో షేక్ షీమా ఫర్హాత్, షేక్ షాజహాన్ నిలిచారన్నారు. షీమా ఫర్హాత్ పరీక్షలకు ముందు జ్వరంతో ప్లేట్లెట్స్ పడిపోయి హాస్పిటల్లో ఉన్నారని, పరీక్షల కోసమే చేతికి ఐవికాన్ పెట్టుకుని రాశారని గుర్తు చేశారు. షాజహాన్ తండ్రి పరీక్షలు మొదలైన రెండవ రోజే మరణించినా గుండె ధైర్యం కోల్పోకుండా పరీక్షలకు రాశారని చెప్పారు. వీరితోపాటు 9 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారన్నారు. వీరికి బహుమతులు అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రూ.5 వేలు, రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ కొణతం సిరీల్ కుమార్ రూ.5 వేల ఆర్థిక ప్రోత్సాహకాలను అందించారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ.2 వేలు, మిగతా ఎనిమిది మందికి రూ.వెయ్యిచొప్పున అందించారు.

ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపు అవసరం

మాచర్లలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామచంద్రారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వామపక్షాలు, కాంగ్రెస్ ప్రదర్శన

ప్రజాశక్తి-మాచర్ల

మోడీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు ప్రారంభమయ్యాయని, దాన్ని కాపాడుకునేందుకు మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమారు అన్నారు. మంగళవారం మాచర్ల పట్టణంలో ఇండియా బ్లాక్ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి విజయం కోసం ర్యాలీ నిర్వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు బిజెపి చేసిన వాగ్దానాలను విస్మరించి ఒదని, కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ప్రజాధ నాన్ని వారికి దోచిపెట్టేలా విధానాలు ఉన్నాయని అన్నారు. నల్లధనం బయటకు తెస్తానని వాగ్దానం చేసిన వారు కార్పొరే ట్లకు రుణాలు మాఫీ చేసి ప్రజాధనాన్ని వారికి దోచిపెట్టిరని విమర్శించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, వామపక్షాలు, మరి కొన్ని పార్టీలు దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మోడీ వ్యతిరేక పోరాటం చేస్తున్నాయని చెప్పారు. బిజెపిని, ఆ పార్టీకి మద్దతిచ్చేవారిని ఈ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. మాచర్లలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రా రెడ్డికి ఓటేయాలన్నారు. ర్యాలీలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు నాయక్, ఎంసిపిఐ నాయకులు అబ్రహం లింకన్, స్థానిక నాయకులు బండ్ల మహేష్, సురేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పలు అసెంబ్లీ స్థానాలకు నామినేషన్లు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట అసెంబ్లీ స్థానానికి ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేస్తూ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఓ కార్యాలయానికి చేరుకున్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత రిటర్నింగ్ అధికారి బి.నారాధమునికి నామినేషన్ పత్రాలిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు తనకే ఉందన్నారు. తన గెలుపైన కంటే మెజార్టీపైనా ఎక్కువగా ఆలోచిస్తున్నామని, రాష్ట్రంలోనే టాప్‌టెన్‌లో చిలకలూరిపేట మెజార్టీ ఉంటుందని అన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై ఐదో రోజైన మంగళవారం సత్తెనపల్లి అసెంబ్లీ స్థానానికి 8 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా ధూళిపాళ్లకు చెందిన బొర్రా వెంకట అప్పారావు నామినేషన్ దాఖలు చేశారు. బహుజన సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా పేరిపోగు నవీన్‌బాబు దాఖలు చేశారు. వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబు తరుపున కళ్లం విజయభాస్కర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందచేశారు. స్వతంత్ర అభ్యర్థిగా మేకల వేణుమాధవ్‌రెడ్డి, నకరికల్లు మండలం గుండ్లపల్లికి చెందిన కందుకూరు జక్రీయా నామినేషన్ వేశారు. షేక్ దరియావలీ, మూడో సెట్ సూలం రాజ్యలక్ష్మి రెండో సెట్ జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి గోదా వెంకట రమణ రెండోసెట్ నామినేషన్ దాఖలు చేశారు.

ప్రజాశక్తి - వినుకొండ

వినకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి మంగళ వారం ఐదుగురు నామినేషన్లు సమర్పించినట్లు రిటర్నింగ్ అధికారి సుబ్బారావు తెలిపారు. ఇండియా కూటమి తరుపున కాంగ్రెస్ అభ్యర్థిగా చెన్నా శ్రీనివాసరావు నామినేషన్ వేశారు. వినుకొండ పట్టణానికి చెందిన షేక్ బాజీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా, బచ్చు వెంకట రవికుమార్ (ఆర్కే నాయుడు), నరాలశెట్టి శ్రీనివాసరావు స్వతంత్ర అభ్యర్థులుగా, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా చిరంజీవి నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.

ప్రజాశక్తి-మాచర్ల



మాచర్ల అసెంబ్లీ స్థానానికి మంగళవారం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో ఆర్వో, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు గోళ్ల శ్రీనివాసరావు, కుందూరు వీరాంజనేయరెడ్డి నామినేషన్ పత్రాలిచ్చారు.

నేటి నామినేషన్ వివరాలు

నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా డాక్టర్ పి.అనీల్ కుమార్ యాదవ్, అసెంబ్లీ స్థానానికి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఉదయం 9 గంటలకు పల్నాడు రోడ్డులోని రెడ్డినగర్ అభయ ఆంజనేయ స్వామి నుండి శ్రేణులతో ర్యాలీగా గడియార స్తంభం, మున్సిపల్ కార్యాలయం మీదుగా వెళ్లి పార్లమెంట్ అభ్యర్థి కలెక్టరేట్‌లో, ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయనున్నారు. రావిపాడు రోడ్డులోని ఆక్స్ఫర్డ్ స్కూల్ సమీపంలో, అల్లూరివారిపాలెం రోడ్డులోని నవ భారత స్కూల్ (ఓల్డ్) ఎదురు ప్రాంగణంలో, పెద్ద చెరువులోని కెబిఆర్ కళాశాలలో ప్రాంగణంలో, వినుకొండ రోడ్డులోని వి.వి.ఆర్ గ్రాండ్ పక్కన ప్రాంగణంలో, సత్తెనపల్లి రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురు ప్రాంగణంలో శ్రేణులకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు వారి కార్యాలయాలు తెలిపాయి.

చిలకలూరిపేట అసెంబ్లీ స్థానానికి ఇండియా బ్లాక్ తరుపున కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.రాధాకృష్ణ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా కృష్ణ మహల్ మీదుగా కళామందిర్ సెంటర్ నుంచి గడియార స్తంభం మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్తామని, 11.30-12 మధ్యలో నామినేషన్ దాఖలు చేస్తామని రాధాకృష్ణ తెలిపారు.

గురజాల నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా కాసు మహేష్‌రెడ్డి రెండవసారి నామినేషన్ దాఖలు చేయనున్నారు. పిడుగురాళ్ల నుండి ర్యాలీగా బయలుదేరి గురజాల వెళ్లి నామినేషన్ వేస్తామన్నారు.

వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థి జీవీ ఆంజనేయులు నామినేషన్ దాఖలు చేయనున్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్, శివయ్య స్తూపం సెంటర్ మీదగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని జీవీ ఆంజనేయులు తెలిపారు.

నిత్యం పోరాటాలు చేసే ఎర్ర జెండాను ఆదరించండి

మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు - ఇండియా వేదిక బలపరచిన అభ్యర్థుల్ని గెలిపించాలని సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇండియా వేదిక బలపరచిన సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరావు నామినేషన్‌కు మంగళగిరి గడ్డ.. వందలాది మంది ఎర్రజెండాలు చేపట్టి ఎరుపెక్కించగా... మంగళవారం నాడు మంగళగిరి మండలం కాజలో జొన్న నేతృత్వంలోని ఎర్రదళం ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. డబ్బు పంచే వాళ్ళని నమ్మొద్దని.. ప్రజల కోసం నిత్యం పోరాటాలు చేసే ఎర్రజెండాని ఆదరించమని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని తమ అమూల్యమైన ఓటు ముద్ర అసెంబ్లీకి సుత్తి కోడలు నక్షత్రం గుర్తుపై వేసి తనను, అలాగే కంకి కడవలి గుర్తుపై వేసి పార్లమెంటుకు జంగాల అజయ్ కుమార్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రచారంలో అభ్యర్థి జొన్నా మాట్లాడారు. 2014లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు, రెండు మంత్రి పదవులు తీసుకున్న లోకేష్, గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్ళ రామకృష్ణారెడ్డి పేదలకు ఇళ్ల పట్టాలు దగ్గర నుండి, చెత్త పన్ను, ఇంటి పన్ను వరకు మంగళగిరి నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని, వారిని నమ్మి మోసపోవద్దని ఆలోచించి వివేకంతో ఓటు వేయాలని కోరారు. కాజా గ్రామ పరిధిలోని సుందరయ్య సాగరంలో మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న క్రమంలో దాన్ని అడ్డుకొని సిపిఎం పోరాటాన్ని నిర్వహించిందన్నారు. గ్రామ అవసరాలకు మినహా వ్యాపారంగా మార్చరాదని ఆందోళన బాట పట్టిన విషయాన్ని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు రైతుల పంట పొలాలకు సాగునీటిగా ఉన్న చెరువును మురికి కూపంగా మార్చింది ఎవరని ప్రశ్నించారు. అటువంటి పార్టీలకు ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. గుంటూరు ఛానల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క ను తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగిందన్నారు. రైల్వే లైన్ అండర్ పాస్ ను రైల్వే అధికారులు మూసివేసినప్పుడు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యచరణను ఈ సందర్భంగా వివరించారు. పేదలు నివసించే స్థలాలకు ఇళ్ల పట్టాల కోసం పోరాటాల నిర్వహించింది వారి పక్షాన నిలిచింది సిపిఎం మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రజలకు ముందస్తు మందులను పంపిణీ చేయడంతో పాటు వారికి వివిధ రకాల సరుకులను చేరవేయడంలో సిపిఎం చేసిన కృషిని తెలియజేశారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ ప్రతి సందర్భంలోనూ ప్రజలకు అండగా ఉంటున్న సిపిఎం, ఇండియా వేదియ అభ్యర్థులకే తమ ఓట్లు వేస్తామంటూ తెలిపారు. ఒక్క అవకాశం కమ్యూనిస్టులకు ఇచ్చి చూడండి ఎర్ర జెండాలు చేత పట్టి... వీధి వాడ కలియపట్టి... ప్రజల ఓట్లను అభ్యర్థిస్తూ సీపీఐ, కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్ ప్రచారం చేపట్టారు. వీధి వీధి న తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ప్రత్యేక గేయాలు ఆలపిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. నామినేషన్ అనంతరం తొలిరోజు కాజా వెంకటరెడ్డి పాలెం లో సిపిఎం నాయకులు ఆళ్ల సాంబీరెడ్డి, అప్పికట్ల ప్రకాశరావు లు జెండా ఊపి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెంకటరెడ్డి పాలెం, ఎస్ టీ కాలని, గిరిజన కాలని, పుల్లయ్య నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. జొన్న వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు బి. కోటేశ్వరి, ఈదా ప్రతాపరెడ్డి, ఎస్. విజయ లక్ష్మి, ఎస్. సుమ, నిర్మల, ఆదిశేఖర్, రామారావు, మేడా శివయ్య, రవికుమార్ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి లు శ్రీనివాస్ , పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

కాజలో ప్రచారం

ఓట్లు అడుగుతున్న శివశంకరరావు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

మతోన్మాద బిజెపిని, దాని కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన పార్టీలను, రాష్ట్రంలో నిరంకుశ వైఖరి అవలంబిస్తున్న వైసిపిని రానున్న ఎన్నికలలో ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని, పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు అన్నారు. మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో సిపిఎం నాయకులతో కలిసి, ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేస్తూ, కమ్యునిస్టులను గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లా డుతూ బిజెపి వలన దేశానికి పెద్ద ముప్పు ఏర్పడిందన్నారు. ప్రజా స్వామ్యబద్ధంగా పరిపాలన చేయాల్సిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా, రాజ్యాంగ విరుద్ధంగా పరిపాలన చేస్తుందని ఆయన విమర్శించారు. అవినీతి లేని పరిపాలన తీసుకు వస్తామని నమ్మబలికిన నరేంద్ర మోడీ ఎన్నికల బాండ్ల అవినీతి కుంభ కోణం పెద్ద ఎత్తున చేశారని అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ దేశంలో ముస్లింల పైన, మైనార్టీల పైన, దాడులు చేసేందుకు కుట్రపన్నారని ఆయన అన్నారు. అదేవిధంగా దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకే పరిపాలన చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన నరేంద్ర మోడీ విధానాలను తెలుగుదేశం, జనసేన పార్టీలు, వైఎస్ఆర్సిపి అమలు చేసేందుకు పొత్తు పెట్టుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మరొకసారి బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడితే దేశం అధోగతి పాలవుతుందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా రానున్న ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకురాలు బి శివ నాగరాణి మాట్లాడుతూ మంగళగిరి శాసనసభ సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి జొన్న శివశంకరరావుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ కు కంకి కొడవలి గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ, సిపిఎం పల్నాడు జిల్లా నాయకులు రాజ్ కుమార్, సిపిఎం నాయకులు ఆరుమళ్ళ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :మంగళగిరి నుంచి ఇండియా వేదిక అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్నా శివశంకరరావు, పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని మంగళవారం తాడేపల్లిలోని లంబాడీపేట, ఆర్ఎంఎస్ కాలనీ, సంజీవయ్యనగర్, పోలకంపాడు, ప్రకాష్‌నగర్, నులకపేట ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కూడళ్లలో సిపిఎం నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం, సిపిఐ అభ్యర్థులకు సుత్తి కొడవలి నక్షత్రం, కంకి కొడవలి గుర్తులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.సూర్యారావు, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, యేషయ్య, తులసమ్మ, శాస్త్రి, డి.విజయబాబు, ఫిరోజ్, చిన్ని, దేవకుమార్, సిహెచ్.సుశీల పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో ప్రచారం

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ధర్నా

ప్రజాశక్తి-తాడేపల్లి

సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు, జిఒలు అమలు చేయాలని మంగళవారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డిలకు సిఐటియు నాయకులు, కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ పెండింగ్ జీతాలు కార్మికులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సమ్మె కాలానికి జీతం కూడా వెంటనే ఇవ్వాలని కోరారు. రెండు నెలలు పెండింగ్ ఉన్న హెల్త్ అలవెన్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇస్తానన్న వెయ్యి రూపాయల అలవెన్స్ ఇప్పటి వరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం తీరు చూస్తుంటే కార్మికుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. సంవత్సరన్నర కాలంగా కార్మికులకు చెప్పులు, సబ్బులు, నూనె, యూనిఫాం, గ్లౌజులు ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సిఐటియు రాజధాని నాయకులు ఎం.రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికి రెండు సార్లు అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇప్పటి దాకా స్పందనేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు జీతాలు అందక అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా న్యాయంగా తమకు రావాల్సిన జీతాలు, అలవెన్స్ ఇవ్వాలని కార్మికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వై.శివనాగేశ్వరరావు, పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేపట్టిన నాయకులు, కార్మికులు

పది ఫలితాల్లో కన్న స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి ఫలితాల్లో కన్న విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కన్న స్కూల్ డైరెక్టర్ కన్న మాస్టారు తెలిపారు. ఎ.వెంకట భానుప్రకాష్ 585, సిహెచ్.చంద్రశేఖర్ 585, ఐ.హారిక 584, డి.షణ్ముఖ లీలాధర్ గుప్తా 583 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను కన్న డైరెక్టర్ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీహరి తదితరులు

శ్రీ విజేత స్కూల్ విజయపరంపర

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఏటిగ్రహారంలోని శ్రీవిజేత హైస్కూల్ విద్యార్థులు విజయఢంకా మోగించారని స్కూల్ డైరెక్టర్ చెరుకూరి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జెస్సికా రీనా 581, ఐ.మేఘన 578, డి.దీపక్‌కుమార్ 578, జి. నాగజ్యోతిక 577, షేక్.సమీరాభాను 577, మార్కులు సాధించారని అన్నారు. 500పైగా 27 మంది విద్యార్థులు సాధించారని తెలుగు, గణితం సోషల్, సబ్జెక్టులలో వందకు వంద మార్కులు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను శ్రీహరి, స్కూల్ ప్రిన్సిపల్ కె.అన్నపూర్ణ, ఉపాధ్యాయులు చిరంజీవి దుర్గాప్రసాద్, నాగయ్య తదితరులు అభినందించారు.

పది ఫలితాల్లో శ్రీ ప్రతిభా స్కూల్ విజయం

ప్రజాశక్తి-తాడేపల్లి

డి జ్ఞాన్ శ్రాక్స్, ఎస్‌వి గౌతమి రెడ్డి, ఎం రమ్యశ్రీ, ఎస్ సుకృత

పదో తరగతి ఫలితాల్లో తాడేపల్లి సుందరయ్యనగర్‌లోని శ్రీ ప్రతిభా స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. పట్టణంలో నెంబర్ వన్ విద్యా సంస్థగా తమ పాఠశాల నిలవడం ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ కె.లక్ష్మీప్రసాద్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు డి జ్ఞాన్ శ్రాక్స్573, ఎస్‌వి గౌతమి రెడ్డి 566, ఎం రమ్యశ్రీ 557, ఎస్ సుకృత551 అత్యధిక మార్కులు సాధించారని, 60 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 59 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. 500 మార్కులు సాధించిన విద్యార్థులు 19 మంది, మ్యాథ్స్‌లో వందకు వంద సంపాదించిన వారు ఆరుగురు ఉండటం తమకు గర్వకారణమని చెప్పారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించి ఈ ప్రాంతంలో విజయకేతనం ఎగురవేసిన శ్రీ ప్రతిభ చిన్నారులకు అభినందనలు తెలిపారు.

యువతను మోసం చేశారు : నశీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి గుంటూరు తూర్పు అభ్యర్థి నశీర్ అహ్మద్ మంగళవారం మూడో వార్డు బాలాజీ నగర్, పాత గుంటూరు ఆయన పర్యటించారు. గత వారం రోజులుగా కొనసాగుతున్న ప్రజాదీవెన యాత్రలో భాగంగా ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిసెస్టో అంశాలను ప్రచారం చేశారు. నసీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలనలో యువత భవిష్యత్తు నాశనమైందని, జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారన్నారు. వచ్చేనెలలో జరిగే ఎన్నికల్లో తనను, పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపియాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, కార్పొరేటర్ ఎలావులో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-పెదకూరపాడు

అవమానాలు, చీత్కా రాలు తాళలేక వైసిపికి గుడ్ బై చెబుతున్నట్లు పెదకూరపాడు మండలం గారపాడుకి చెందిన నియోజకవర్గ ఎస్సీ సెల్ వైసిపి సీనియర్ నాయకుడు వేమ వరపు వెంకటేశ్వరరావు, మాజీ పార్టీ ప్రెసిడెంట్ పువ్వాడ హను మంతరావులు చెప్పారు. మంగళవారం పెదకూరపాడులో పర్యటించిన సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, పెదకూరపాడు మండల టిడిపి అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్ ఆధ్వ ర్యంలో వెంకటేశ్వరరావు, హనుమంతరావులతో పాటు అను చరులు కూడా టిడిపిలో చేరారు. తీర్థం పుచ్చుకున్నారు. కన్నా లక్ష్మీ నారాయణ, భాష్యం ప్రవీణ్ లు వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేతలు పెనుముచ్చు రామారావు, మక్కెన సాగర్, పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థికి మద్దతు

ప్రజాశక్తి - క్రోసూరు

మాదిగలను మోసం చేసిన జగన్‌మోహన్ రెడ్డిని ఓడించాలని ఎమ్మార్పీయస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ నియోజకవర్గ మాదిగలకు పిలుపు నిచ్చారు.మండల కేంద్రమైన క్రోసూరులో పెదకూరపాడు నియోజకవర్గంముఖ్యనాయకులతో మంగళవారం సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గం టిడిపి, జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతు తెలిపినట్లు చెప్పారు. భారీ మెజారిటీతో భాష్యం ప్రవీణ్ ను గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీయస్ పల్నాడు జిల్లా అధి కార ప్రతినిధి కొడవటి అశోక్, ఎమ్మార్పీయస్ క్రోసూరు మండలం అధ్య క్షులు జడ సుబ్బు మాట్లాడారు. కార్యక్రమంలో కంచెర్ల జాన్ బాబు, అత్తోట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ మృతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

బాపట్ల జిల్లా మార్టూరు మండల పరిధిలోని ద్వారాకాపాడుకి చెందిన దివ్వె రజని(43) గొట్టిపాడు వాగులో మంగళవారం మృతి చెందింది. స్థానిక రూరల్ పోలీ సులు వివరాల ప్రకారం ఆమెకు మొదటి నుంచి మతి స్థిమి తం లేదని ఆమె భర్త వాసు చెప్పారని అన్నారు. ఆమె మాన సిక స్థితి మెరుగుపడడం కోసం అప్పుడప్పుడు పర్చూరు మం డలం చెరుకూరిలోని బ్రహ్మంగారి గుడి వద్ద ఉండే సాధువు వద్దకు వెళ్లి వస్తూ ఉండేదని చెప్పారు. రెండు రోజుల క్రితం అక్కడికి వెళ్లిన ఆమె తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలో ఉప్పలపాడులో ఆమె బంధువులు ఇంటికి వెళ్లి ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత ఈ ప్రమాదం జరిగిందని పోలీ సులు తెలిపారు. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు. ఇంజనీరింగ్ చదువుతున్నట్లు వివరించారు. పరీక్షల అనంతరం ఆమె మృత దేహాన్ని భర్తకు అప్పజెప్పి నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ ఎస్.ఐ రవికృష్ణ తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో కొత్తపుంతలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నామినేషన్ల దశలో సార్వత్రిక ఎన్నికలు ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ప్రచార ఉధృతిని పెంచుతున్నారు. ఉదయం పూట పట్టణంలో, సాయంత్రం వేళ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి ప్రచారాల్లో బ్యాండ్ మేళం, బాణసంచా, నృత్యాలు వంటివాటికి స్థానం కల్పించి స్థానికుల దృష్టంతా తమమీదే ఉండేలా ప్రయత్నిస్తున్నారు. ప్రచారంతోపాటు అక్కడక్కడా నిర్వహించే సభలకు స్వచ్ఛందగా వచ్చేవారు కరువై ప్రత్యేకంగా జనసమీకరణ చేసుకుంటున్నారు. అయితే వీరిలో మహిళల సమీకరణకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. వీరికి కూలి డబ్బుల వరకు ఇస్తే సరిపోతుందని, పురుషులైతే భోజనం, పెట్రోల్ కూడా సమకూర్చాల్సి వస్తుందనేదే ఇందుకు కారణం. వార్డులో ప్రచారానికి రూ.150, ప్రధాన వీధుల్లో ప్రచారానికి రూ.200, బహిరంగ సభలకు రూ.500 వరకూ ఇస్తామని ఆశచూపి తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో దళారుల హవా ఎక్కువైంది. అభ్యర్థి వద్ద తీసుకుంటున్న డబ్బులో కమీషన్ మినహాయించుకుని జనాలకు ఇస్తున్నారు. కొంతమందికి అసలు ఇవ్వకుండా బెదిరిస్తున్నారని తెలిసింది.

ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కు చదలవాడ అరవిందబాబు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న అరవిందబాబు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బల గాలతో భద్రత కల్పించాలని నియోజకవర్గంలో ప్రశాంత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రిగ్గింగ్ కు పాల్పడి, టిడిపి సానుభూతిపరులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లకుండా అడ్డుకున్నారని, మరో వైపు దాడులు దౌర్జన్యాలతో ఓటర్లను బెదిరించారని ఆరోపించారు. మరోసారి అటు వంటి పరిస్థితులు నెల కొనకుండా చర్యలు తీసు కోవా లని కోరారు. సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలని పౌరుల ఓటు హక్కు పవిత్రతను కాపాడాలన్నారు.దొంగ ఓట్లు, రిగ్గింగ్,బూత్ క్యాప్చరింగ్ లాంటి దుర్ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు తీసుకుని, ప్రజల ఓటు హక్కును కాపాడాలని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలిపే ఎందుకు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

సత్తెనపల్లి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినుల విజయభేరి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సిహెచ్ కోమలి, సిహెచ్ దీపిక, కె రేణుక

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తెనపల్లి పట్టణం లోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు విజయ భేరి మోగించారు. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణులు అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత అన్నారు. పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల మొత్తం 179 మందికి గాను 128 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. వారిలో 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించిన సిహెచ్ కోమలి పాఠశాల ప్రథమ స్థానంలోనూ, 578 మార్కులు సాధించిన సిహెచ్ దీపిక అంజలి పాఠశాల ద్వితీయ స్థానంలోనూ, 568 మార్కులు సాధించిన కె.రేణుక పాఠశాల తృతీయ స్థానంలోనూ నిలిచారని వివరించారు. పాఠశాలలో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థినులు 18 మంది ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భగా విద్యార్థినులను అభినందించారు.

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

కె .శ్రీరామ్, ప్రైసీ నిషిత

2023-2024 పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.సత్తెనపల్లి మండలం లో 1227మంది పరీక్షలకు హాజరుకాగా 1009మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.82శాతం ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సుగాలీ) వి ద్యా ర్థి కె.శ్రీరామ్ 985 మా ర్కు లు సాధించి మండల స్థాయిలో ప్రథ ముడిగా నిలి చాడు. లక్క రాజు గార్ల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జంగాల ప్రైసీ నిషిత 582 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది.

'ఏ ఒక్క కుటుంబమూ సంతోషంగా లేదు'

ప్రజాశక్తి - బెల్లంకొండ

వైసిపి ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క కుటుంబం సం తోషంగా లేదని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ కోటమీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సోదరి శివరంజని అన్నారు. బెల్లంకొండ మండలంలోని న్యూ చిట్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ పలకరిస్తూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారని, వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వం కోల్పోయిందని అన్నారు. కూటమి విజయంతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంద న్నారు. మహిళలకు రక్షణ కల్పించాలంటే టిడిపితోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ కన్వీనర్ లక్ష్మీనారాయణ, పెదకూరపాడు ఎస్టీ సెల్ అధ్యక్షులు నూన్సావత్ హనుమంతరావు నాయక్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి బాయ్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పిఎస్ కె.మస్తాన్ షరీఫ్, బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు, టిడిపి నాయకులు ఓర్చు ఆనంద్ గుడిసె కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో ఆర్వో శ్యాంప్రసాద్

హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్‌పై సమీక్ష

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్వో శ్యాంప్రసాద్ ఆధ్వరంలో మంగళవారం హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు, గ్రామాల్లో లా అండ్ అర్డర్ సమస్యలుపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఏఆర్వోలు, ఎంపిడివోలు, డిటీలు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ఎస్పి జి.బిందు మాధవ్

ప్రజాశక్తి - రెంటచింతల

పల్నాడు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహనే లక్ష్యంగా పోలీసు శాఖ నిత్యం అప్రమత్తంగా పని చేస్తోందని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా పల్నాడు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు కారంపూడి మండలం లోని ఒప్పిచర్ల,చింతపల్లి, చినగార్లపాడు, వేపకంపల్లి గ్రామాలలో పిడుగురాళ్ళ మండలం తుమ్మల చెరువు, కరాలపాడు, వీరాపురం గ్రామాలలో,ఐనవోలు మండలం లోని కొండలరాయునిపాలెం, పాత కొత్తరెడ్డి పాలెం గ్రామాలలో, చిలకలూరిపేటమండలం యడవల్లి, పోతవరం గ్రామాలలో,అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ ప్రజలతో మీటింగ్ లు నిర్వహిస్తున్నారు.

మండలంలోని రెంటాల, మంచికల్లు, పాలు వాయి, జెట్టిపాలెం, మిట్టగుడిపాడు తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన మంగళవారం సాయంత్రం పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. గతంలో ఎన్నికల సందర్భంగా జరిగిన ఘర్షణలు, ఇతర ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెంటాలలోని రెండు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమె రాలను ఎస్పీ పరిశీలించారు. గురజాల డీఎస్పీ పల్లపు రాజు, ప్రొబిషనరీ డీఎస్పీ జగదీష్, ఎస్పి సీఐ ప్రభాకర్ రావు, ఎస్సై నారా యణరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

యుటిఎఫ్,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతలు ముగించినట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారథి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోచింగ్ సెంటర్ నందు అనుభవం కలి గిన 25 మంది ఉపాధ్యాయులతో శిక్షణ అందిచామని తెలి పారు. సుమారు 150 మంది విద్యార్థులకు శిక్షణ అందిం చినట్లు చెప్పారు. ఈ శిక్షణ తరగతులు నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన రోటరీక్లబ్ నిర్వా హకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఖాశి పిరా,శ్రీనివాసరావు, చంద్రశేఖర్ షేక్ జమాల్ పాల్గొన్నారు.

మంగళగిరి, తాడికొండ, ప్రత్తిపాడులో నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గానికి మం గళవారం ఆరుగురు వ్యక్తులు తొమ్మిది నామి నేషన్లు దాఖలు చేసినట్లుగా నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జి.రాజకుమారి తెలిపారు. ఇండిపెం డెంట్‌గా కె.సుధీర్ బాబు, జె.లోకేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, జి.నాగరాజు, షేక్ రహీం, సిహెచ్ బాల సూర్య ప్రకాష్, మురు గుడు సత్యం రెండవ సెట్టు, వైసిపి తరపున మురుగుడు లావణ్య మూడవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. జై భీమ్రావు భారత పార్టీ తరపున జె.శ్రావణ్‌కుమార్ నామినేషన్ దాఖలు చేసినట్లుగా తెలిపారు.

మంగళగిరిలో నామినేషన్ దాఖలు చేస్తున్న షేక్ రహీం

తాడికొండలో రెండు నామినేషన్లు

ప్రజాశక్తి- తాడికొండ

తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలకు సంబం ధించి మంగళవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. నవ రంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున గుర్రం రామారావు, స్వతంత్ర అభ్య ర్థిగా గొడవర్తి ప్రసన్నకుమార్ నామినేషన్లు ఆర్ఒ ఎం గంగ రాజుకు దాఖలు పరిచారు.

ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆరు నామినేషన్లు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నీయోజక వర్గ కేంద్రం లో మంగళ వారం ఆరు నామినేషన్లు నమోదు అయినట్లు అర్ఒ శ్రీకర్ తెలిపారు.ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కత్తి అరుణ్ కుమార్ చంద్రం కృష్ణంరాజు, జాతీయ జనసేన పార్టీ నుంచి బుర్రి రాంబాబు ,ఇండియన్ లేబర్ పార్టీ ఎంద్రపాటి పాల్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియ పార్టీ నుంచి రెండవ సెట్‌ను చల్ల శరత్ కుమార్ నామినేషన్, బిసివై పార్టీ నుంచి సంకురి స్తోత్ర రాణి రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం మొత్తం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు అర్ ఒ శ్రీకర్ తెలిపారు.

ప్రత్తిపాడులో ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి కత్తి అరుణ్ కుమార్

వైసిపికి వడ్డెరలు పూర్తి మద్దతు ఇవ్వండి

వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు తన్నీరు ధర్మరాజు

ప్రజాశక్తి-తాడేపల్లి : 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు రాజకీయంగా, వడ్డెరలకు ఎలాంటి పదవులు ఇవ్వ లేదని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు, శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ తన్నీరు ధర్మరాజు అన్నారు. మంగళవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో వడ్డెర సంఘం నాయ కులతో కలసి ఆయన విలే కరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2014లో మాచర్ల అసెంబ్లీ సీటుకు నామినేషన్ వేసు కోమని చెప్పి ఇవ్వలేదని, 2024లో పుట్టపర్తి అసెంబ్లీ నియోజక వర్గం, హిందూపురం ఎంపి సీటు ఇస్తానని చెప్పి మోసం చేశారని విమర్శించారు. వడ్డెరల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి, ఎదుగుదలకి తోడ్పడిన వైసిపికి వడ్డెరలు పూర్తి మద్దతునివ్వాలని కోరారు.

పొన్నూరు 'వివేకా' విజయ కేతనం

ప్రజాశక్తి -పొన్నూరు : పది పరీక్ష ఫలితాల్లో పొన్నూరు వివేకా స్కూల్ విద్యార్థులు విజయ కేతనం ఎగురా వేశారు. మొత్తం 171మంది విదర్థులు పరీక్షలు హాజరు కాగా 550 మార్కులకు పైగా 43 మంది 500 మార్కులకు పైగా 83 మంది 580 మార్కులకు పై గా 8 మంది సాధించినట్లు విద్యా సంస్థల డైరెక్టర్ యు. సుకుమార్ బాబు తెలిపారు.592 మార్కులతో ముళ్లపూడి. రత్నశ్రీ 590 మార్కు లతో అదంకి.చరణ్ తేజ,బి. శివశంకర్ రెడ్డిలు మార్కులు సాధించినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సిఇఒ ఆర్.ఉదయ్ కిరణ్, ప్రిన్సిపాల్ షేక్ అజంతుల్లా, పర్సన్ ఇన్‌ఛార్జి కె.సుబ్బారావు అభినందించారు

వివిధ పోటీల్లో విజేతలకు అభినందన

ప్రజాశక్తి-తెనాలి

జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ పోట ీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కాంత్ దాసరి సత్కరించారు. స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ వి ద్యా న ం స్థ ల విద్యార్థులు ప్రతి ఏటా జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వ హించే ఒలం పియాడ్ పోటీల్లో పాల్గొంటారు. గత ఆర్థిక సంవత్స రంలో వివిధ పోటీల్లో పాల్గొని సత్తా చాటిన 150 మంది విద్యార్థులను మురళీకాంత్ అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం, సైన్స్ ఒలంపియాడ్ లోనే కాకుండా స్పెల్ బి, ఇంగ్లీషు, హిందీ భాష లలో జరిగిన పోటీ ల్లోనూ విద్యార్థులు తమ సత్తా చాటారన్నారు. ఈ అభ్యాసం, చేతిరాత పోటీలు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల లోను విద్యార్థులు ప్రతిభను నిరూపించారన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, షీల్డ్‌లను బహూ కరించారు.

విద్యార్థులను అభినందిస్తున్న మురళీకాంత్ దాసరి

అంబటి మురళీకృష్ణ నామినేషన్

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా మంగళవారం పెదకాకాని మండలం నంబూరు నుంచి ఉదయం ప్రజా ప్రదర్శన ప్రారంభించారు. పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు మండలాలతోపాటు పొన్నూరు పట్టణం వరకు మధ్యాహ్నం మూడు గంటలకు ఈ ప్రదర్శన చేరింది. నంబూరు నుండి నియోజకవర్గంలోని వైసిపి అభి మానులు, కార్యకర్తలు, నాయకులు వేలాదిమంది బైకులు, ఆటోలు, కార్లు, టాటా ఏసీ వ్యానులలో వేలాదిమంది తరలివచ్చారు. మహిళలు, అభిమానులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలో గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. నంబూరు నుండి పొన్నూరు నామినేషన్ కేంద్రానికి రావడానికి సుమారు 7 గంటలకు పైగా సమయం పట్టింది. ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కార్యక్రమంలో గుంటూరు వైసిపి పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, వైసిపి నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, ఉయ్యూరు సతీష్ రెడ్డి, దాసరి నారాయణరావు, వడ్రాడం ప్రసాద్ రావు, బొనిగల వేణు ప్రసాద్, ఒట్టిప్రోలు రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ వెలుగులు: లావణ్య

ప్రజాశక్తి - మంగళగిరి

వైసిపి పాలనలో పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని, వివిధ పథకాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధిం చారని మంగళగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య అన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని 2వ వార్డు లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసిపి నాయకులు మురుగుడు సత్యం, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు కె.స్వరూపరాణి, ఎం.సుధా రాణి, కె.నరేష్, నసీముల్లా, ఆర్.పెద్దబ్బాయ్ పాల్గొన్నారు.

ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పై అవగాహన

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక ప్రకాశం రోడ్డులోని జేవిఎస్ క్రాంతి కోచింగ్ సెంటర్ లో మంగళవారం ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్ష పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పై అవగాహన సదస్సు, సదస్సుకు హాజరైన విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్యఅతిథి కెఎల్‌యు ప్రొఫెసర్ డాక్టర్ రాఘవరావు మాట్లాడుతూ పరీక్షకు సంబంధించిన సిల బస్ మెటీరియల్ తదితరాలను సమకూర్చుకోవా లన్నారు. మోటివేషనల్ స్పీకర్ కె.శ్రీధర్ విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధపడే విధానాన్ని వివరించారు. కార్య క్రమంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ బి.విజయలక్ష్మి, సెయింట్ పీటర్స్ కళాశాల కరస్పాండెంట్ సుమన్, ప్రిన్సిపల్ జితేంద్ర, జెవిఎస్ క్రాంతి పాల్గొన్నారు.

విద్యార్థిని హారికకు ప్రత్యేక నగదు బహుమతి

ప్రజాశక్తి-పెదనందిపాడురూరల్

గ్రామీణ స్థాయిలో ఉత్తమమైన విద్య అందించడమే నంది పాఠశాల లక్ష్యం అని పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు విశ్రాంత ఎస్పి కాళ హస్తి సత్యనారాయణ అన్నారు. నంది పాఠశాల విద్యార్థిని వై.హారిక 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 592 మార్కులు సాధించి ప్రత్తిపాడు, పెదనందిపాడు, వట్టిచెరుకూరు, కాకుమాను మండలాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వ హించిన అభినందన కార్యక్రమంలో హారికకు కాళహస్తి సత్యనారా యణ ప్రత్యేక నగదు బహుమతి అంద జేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణను ఉపా ధ్యాయు లను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల పాఠశాల పాలకవర్గ సభ్యులు ఎన్.బాలకృష్ణ, ఎన్. వీరయ్య. కళా శాల వైస్ ప్రిన్సిపాల్ ప్రతాప్ కుమార్. ఎన్‌సిసి అధికారి డాక్టర్ పి.శ్రీనివాస్ పాల్గొ న్నారు.

దీపిక, చరణ్‌సింహనాయక్‌ల సన్మానం

పెదనందిపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో గోగులమూడి జడ్పీ పాఠశాల విద్యార్థి శంగారపు దీపిక (582) మార్కులు సాధించి 4 మండలాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది పెద నందిపాడు జడ్పీ పాఠశాలకు చెందిన బాణా వత్ చరణ్ సింహ నాయక్ (572) మార్కులు సాధించి మండలంలో ద్వితీ య స్థానంలో ఉన్నాడు. ఈ సందర్భంగా దీపికను. చరణ్ సింహ నాయక్‌ను మం డల విద్యాశాఖ అధికారులు బాలసుబ్రమణ్యం. జాకబ్,ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసరావు. లక్ష్మీదుర్గలు. అభినందించారు.

హారికకు నగదు బహుమతి అందజేస్తున్న కాళహస్తి సత్యనారాయణ

ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ బండి శేషన్న

విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి

సమాజంలో ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న సూచించారు. స్థానిక కొత్తపేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యా లయంలో ఉద్యోగులకు 'ఓటు హక్కును వినియోగించు కుందాం - ధర్మ బద్ధమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించు కుందాం' అంటూ ఓటుహక్కు విని యోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎస్బీఐ చీఫ్ మేనేజర్ ఎవిఆర్ పవన్ కుమార్ మాట్లాడారు. కార్య క్రమంలో స్వీప్ నోడల్ ఆఫీ సర్, మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె.అనూష, ఎస్బీఐ కొత్తపేట డిప్యూటీ మేనేజర్ బి. లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత నగరానికి ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి/తాడేపల్లి

మంగళగిరి- తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలు, వ్యాపార సంస్థలు 75 మైక్రాన్ ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ పేపర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగం, విక్రయంపై ప్రభుత్వ నిషేధాజ్ఞలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్టు నగర కమిషనర్ నిర్మల్ కుమార్ మంగళ్‌వారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్ రహిత నగర నగరానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరు ద్ధంగా వ్యవ హరించిన వారిపై భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచుల విక్రయించే వ్యాపారం సంస్థలపై నగరపాలక సంస్థ, సచివాలయ సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి తనిఖీలు చేయనున్నట్లు చెప్పారు.

ఇంటెల్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - మేడికొండూరు

సౌమ్య, భవిక

మండలంలోని పేరేచర్ల ఇంటెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాలలో విజయకేతనం ఎగురవేసింది. 136 మంది విద్యార్థులు మంది పరీక్షలు వ్రాయగా,135 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్, ఒకరు సెకండ్ క్లాస్ లో పాస్ అవటం జరిగింది. కాగా 79 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం చాలా ఆనందంగా వుందని స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ తెలిపారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాలలో తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం తమ స్కూల్ కల్పిస్తుందని ప్రిన్సిపల్ కోనూరి అశోక రాణి జయకుమార్ అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు

ఉచిత భోజనం, నూతన వస్త్రాలు అందజేత

ప్రజాశక్తి - తెనాలి రూరల్

పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో తెనాలి పట్టణ పరిధిలో మంగళవారం 'ఆకలి లేని రోజు' గా ప్రకటిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు, సినీ దర్శకులు దిలీప్ రాజా అన్నారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్, బస్టాండ్, పలు ఓవర్‌బ్రిడ్జీలు, సత్రాలు, క్రైస్తవ దేవాలయాలు వద్ద యాచకులుకు, అభాగ్యులకు భోజనం, తాగునీటితో పాటు నూతన వస్త్రాలు అందజేసినట్లు దిలీప్ రాజా తెలిపారు. స్వచ్ఛంద సేవాసంస్థకు గౌరవాధ్యక్షులు ఎలిజబెత్ పుట్టినరోజు సందర్భంగా వితంతువులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసినట్లు సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనెపూడి తెలిపారు.

సత్తెనపల్లి ఇండియా వేదిక అభ్యర్థిగా చంద్రపాల్

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా చుక్కా చంద్రపాల్‌ను పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పార్టీ బిఫారమ్‌ను చంద్రపాల్‌కు సోమవారం రాత్రి అందజేశారు. 2019లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుండి సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గా కొనసాగుతున్నారు. చంద్రపాల్ తండ్రి గతంలో చుక్కా పీటర్ పాల్ పత్తిపాడు ఎమ్మెల్యేగా ఉండేవారు. బుధవారం నామినేషన్ దాఖలు చేస్తానని చంద్రపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డియో కూటమి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు.

వైయస్ షర్మిల నుండి బిఫారం అందుకుంటున్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చుక్కా చంద్రపాల్

విద్యాభివృద్ధిలో నవీన స్కూల్ కృషి అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు

అత్యంత వెనుకబడిన ప్రాంతమైన గుంటూరు శివారు నగరాలులో 44 ఏళ్ల క్రితం పాఠశాల నెలకొల్పి వేలాదిమందికి విద్యాబోధన ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపిన నవీన పాఠశాల కృషి అభినందనీయం అని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన సందర్భంగా విద్యార్థుల అభినందన సభలో లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా డైరెక్టర్ వై.చిన్నపరెడ్డి మాట్లాడుతూ అకుంఠిత దీక్ష, పట్టుదల, నాణ్యమైన విద్యా బోధనతో గత నాలుగు దశాబ్దాలుగా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాది హాజరైన నూట నలభై ఐదు మంది విద్యార్థులలో 142 మంది ప్రథమ శ్రేణిలోనూ ముగ్గురు ద్వితీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణులయ్యారన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై.చిన్నమ్మ, హెడ్మాస్టర్ నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రచయితల సంఘం నూతన అధ్యక్షులుగా భవానిదేవి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం నూతన అధ్యక్షులుగా ప్రముఖ రచయిత్రి డాక్టర్ సి.భవానిదేవి, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ పాపినేని శివ శంకర్ ఎన్నికయ్యారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య గ్రంధాలయం ఆవరణలో మంగళవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కొత్త అధ్యక్షులు, గౌరవ అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సోమేపల్లి వెంకట సుబ్బయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన స్థానంలో భవానీదేవిని ఎన్నుకున్నారు. బాపట్లకు చెందిన భవానిదేవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సచివాలయం ముఖ్య కార్యదర్శిగా పనిచేసి పదవి విరమణ పొందారు. కవయిత్రిగా, కథా, నవలా, వ్యాసరచయిత్రిగా, కాలమిస్టుగా, పలుభాషల అనువాదకురాలిగా భవానిదేవి తెలుగు సాహిత్య రంగంలో తనదైన బహుముఖమైన సేవలు అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చలపాకప్రకాష్, కోశాధికారి నానా, ఉపాధ్యక్షులు డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి, బొమ్ము ఉమా మహేశ్వరరెడ్డి, కార్యదర్శులు ఎస్.ఎం.సుభాని, శర్మ సిహెచ్. డాక్టర్ ఎం.లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

భవానీదేవిని అభినందిస్తున్న రచయితలు

విఐటికి ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయం 2024 సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన సిఎస్ఆర్ అవుట్ స్టాండింగ్ యూనివర్సిటీ ఇన్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్‌ను అందుకుంది. దేశంలో 60 సంవత్సరాలకు పైగా ప్రచురణ రంగంలో ఉన్న కాంపిటీషన్ సక్సెస్ రివ్యూ (సి ఎస్ ఆర్), విద్యాపరమైన నైపుణ్యం, సమగ్ర అభివృద్ధికి విఐటి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు అందించారని వర్సిటీ విసి డాక్టర్ ఎస్ వి కోటా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2024 సంవత్సరానికి గాను సిఎస్ఆర్ అవుట్ స్టాండింగ్ యూనివర్సిటీ ఇన్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం మాకు ఎంతో గౌరవంగా ఉందని అన్నారు. ఈ అవార్డు మా అధ్యాపకులు, సిబ్బంది,రిసెర్చ్ స్కాలర్స్, విద్యార్థుల అకడమిక్ ఎక్సలెన్స్, సామాజిక పురోగతి పట్ల అచంచలమైన అంకితభావానికి నిదర్శనమని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించటానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని అన్నారు. ఈ అవార్డు విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన యొక్క ప్రమాణాలను మరింత పెంచడానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని అన్నారు.

ఎస్ ఆర్ మ్యాగజైన్ చైర్మన్,ఎడిటర్ సురేంద్ర కుమార్ సచ్‌దేవా నుండి అవార్డు అందుకుంటున్న విఐటి విసి ఎస్ వి కోటారెడ్డి

పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాట్టాయి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించాయి. జిల్లాలోని 13 ప్రభుత్వ హైస్కూల్స్‌లో నూరుశాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. ఫిరంగిపురం సెయింట్ ఆన్స్ గరల్స్ హైస్కూల్, కాకుమాను ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మున్నంగి, కొర్నెపాడు, అన్నపర్రు, గోగులమూడి, బోడిపాలెం, వంగిపురం, పులుసూరు, అబ్బినేనిగుంటపాలెం, గొరిజవోలుగుంటపాలెం జెడ్పీ హైస్కూళ్లు, చిన్నలింగాయపాలెం ఎస్ఎన్ జెడ్పీ హైస్కూల్, తాడేపల్లి రామకృష్ణ మిషన్ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి.

580పైన మార్కులు సాధించిన విద్యార్థులు

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. 600 మార్కులకుగాను ప్రత్తిపాడు మండలం, గొట్టిపాడు జెడ్పీహైస్కూల్ విద్యార్థి తమలపాకుల అభినవ్ 584, యనమదల జెడ్పీ హైస్కూల్స్ విద్యార్థి షేక్.రిహానా 583 మార్కులు సాధించారు. గుంటూరులోని శ్రీబిఎన్ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థి షేక్.ఫాతిమా, యనమదల జెడ్పీ హైస్కూల్ నుండి షేక్.షమీన్, చిన్నకాకాని జెడ్పీ హైస్కూల్ నుండి కమ్ములూరి సాత్విక, మంగళగిరిలోని బిఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్ నుండి సయ్యద్ మహ్మద్, శేకూరు జెడ్పీ హైస్కూల్ నుండి కాసుల ఈశ్వరి, తెనాలిలో ఎస్ఆర్ఎస్ఎంపిఎల్ హైస్కూల్ నుండి గంజి హర్షవర్ధన్, గోగులమూడి జెడ్పీ హైస్కూల్ నుండి శృంగారపు దీపిక 582 మార్కులు సాధించారు.

మున్సిపల్ హైస్కూల్లో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ హై స్కూల్‌లో 244 మంది పరీక్షకు హాజరు కాగా 186 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. దామర్ల శివ 573 మార్కులు, షేక్ దన్వి 573., కాగా మిగిలిన 43 మంది విద్యార్థిని విద్యార్థులు 500 పైగా మార్పులు సాధించారని తెలిపారు. 15 మంది విద్యార్థిని విద్యార్థులు 550 మార్కులు పైగా మార్కులు సాధించినట్లుగా తెలిపారు. ఫలితాల్లో ఉత్తీర్ణత పొంది అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి విద్యార్థులకు స్కూలు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసరావు తదితరులు అభినందనలు తెలిపారు.

దామర్ల శివ

టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణములోని రత్నాల చెరువుల గల మున్సిపల్ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా బి ఎన్ ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు ఏడుకొండలు తెలిపారు. 34 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సయ్యద్ మహమ్మద్ 582 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారని, నవ్య శ్రీ 577 మార్కులు, దీక్షిత 573 మార్కులు, టి హేమంత్ కుమార్ 573 మార్కులు సాధించారు. 91శాతంతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించినట్లుగా తెలిపారు.

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు

కెఎల్‌యులో నేషనల్ సివిల్ సర్వీసెస్ డే

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

మన చుట్టు వున్న సమాజంలో ఏమి జరుగుతోందో పరిశీలించాలనే తపన, సమాజంలో చోటుచేసుకునే విభిన్న అంశాలు, దృక్పథాలు, సంఘటనలకు కారణాలను పరిశోధించాలనే ఆసక్తి భారత అత్యున్నత సర్వీసెస్‌లో విజయసాధనకు మూలసూత్రాలని ఎమ్మెల్సీ కె.ఎల్.లక్ష్మణరావు అన్నారు. కె.ఎల్. విశ్వవిద్యాలయం బి.ఏ (ఐ.ఏ.ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించిన నేషనల్ సివిల్ సర్వీసెస్‌డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ సమాజంలో ఏమిజరుగుతోందో తెలుసుకోవాలంటే నిత్యం వార్తాపత్రికలను చదవాలన్నారు. అప్పుడే ఆయా ప్రభుత్వాలు తీసుకునే విధానపరమైన నిర్ణయాలకు కారణాలు అర్ధమౌతాయని తెలిపారు. అలా కాకుండ కేవలం పుస్తక పురుగులుగా వుంటే సమాజం అర్థం కాదని, దాని వలన విద్యార్థులు విజయానికి దూరమయ్యే అవకాశాలుంటాయి.కాబట్టి నిత్య సామాజిక చింతన విజయానికి చేరువ చేస్తుందన్నారు. బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ మనసు ఏకాగ్రత కలగాలంటే చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం వుండాలని, అది కె.ఎల్.యూనివర్సిటీలో పుష్కలంగా వుందన్నారు. బి.ఏ. అకడెమిక్‌కు అందరూ పిహెచ్.డి. కలిగిన అధ్యాపకులు, సివిల్ సర్వీసెస్ కు సివిల్ సర్వీసెస్‌లో మెయిన్స్ పాసయ్యి ఇంటర్వ్యూ వరకు వెళ్ళిన నిపుణుల చేత ఐ.ఏ.ఎస్.శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. 24గంటలు లైబ్రరీ అందుబాటులో వుంచి విద్యార్థులకు విద్యతో పాటు వివేకాన్ని, విశ్లేషణను, వివేచనను అందించటం ద్వారా వారి సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని సులభం చేస్తున్నామన్నారు. కేంద్రప్రభుత్వ శాఖలో ఆడిటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.దేవీప్రసాద్ మాట్లాడుతూ ఒక క్రమబద్ధమైన ప్రణాళిక తయారు చేసుకుని దానిని తప్పకుండా అమలు చేయాలంటే దీక్ష, పట్టుదల అత్యవసరమని, దానికోసం ముందుగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు జగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, క్రీడలు, సంగీతం మొదలైన అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో విసి డాక్టర్ జి పార్థసారథి వర్మ ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే సుబ్బారావు, ఎంహెచ్.ఎస్ డీన్ డాక్టర్ ఎం కిషోర్ బాబు, ఉప విభాగాధిపతి డా.కె.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ లక్ష్మణరావును సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రజాస్వామ్యం మనుగడకు ఓటే కీలకం

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో అవిద్య, ప్రలోభాల ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తున్న నేపథ్యంలో ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ఓటుహక్కు నూరు శాతం వినియోగించుకోవడం ద్వారా మెరుగైన అభివృద్ధికరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడంలో ఓటర్లు ప్రధాన పాత్ర వహిస్తారని లెట్స్‌ఓట్ స్వచ్ఛంద సంస్థ ప్రచారకులు వి.వి.కె.సురేష్ పేర్కొన్నారు. లెట్స్‌ఓట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నగరంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న ప్రచారోద్యమంలో భాగంగా మంగళవారం స్థానిక చుట్టుగుంట వాకింగ్‌ట్రాక్, రైతుబజార్లలో ఓటు హక్కు ప్రాధాన్యతపై టీషర్ట్స్ ధరించి ప్లేకార్డ్స్ చేతబట్టి ప్రదర్శిస్తూ కరపత్రాలను మంచి ఓటర్లకు అవగాహన కలగజేశారు. ఈ సందర్భంగా లెట్స్‌ఓట్ ఆర్గనైజేషన్ రాష్ట్రచైర్మన్ ప్రొఫెసర్ ఎం.మాలకొండయ్య మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం ఏడు గంటలకు నగరంలోని వివిధ కళాశాలల నుండి 2వేల మంది ఫస్ట్ ఓటర్లతో స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం నుండి జరిగే 4కె నడక కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్‌మీనా, జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ, నగర కమిషనర్ చేకూరి కీర్తి తదితరులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో లెట్స్‌ఓట్ సంస్థ ప్రతినిధులు డాక్టర్ దీక్షిత్, మేడూరి రాజేంద్రప్రసాద్, సి. ఎస్.నాయుడు, సాయి, డి.గుప్తా, ఆళ్ల వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న లెట్స్ ఓట్ సంస్థ ప్రతినిధులు